అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి
- త్రిపురారం మండలంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

త్రిపురారం: కల్యాణలక్ష్మి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం, జనవరి 30: అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని లచ్చాతండా, నీలాయిగూడెం గ్రామాల్లో పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డితో కలిసి కల్యాణలక్ష్మి చెక్కులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగత ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి పథకంలో కొత్తగా తులం బంగారం ఇచ్చే హామీని త్వరలోనే ప్రభుత్వం నెరవేరుస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డలకు అండగా నిలిచింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు పెళ్లిళ్లకు ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చేదోడువాదోడుగా ఉండడానికి కల్యాణలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్, తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీఓ భిక్షంరాజు, ఎస్ఐ వీరశేఖర్, ప్రజాప్రతినిధులు, అధికారులు , నాయకులు పాల్గొన్నారు.

విష జ్వరాల నివారణకు కృషి చేయాలి : ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నిడమనూరు :విష జ్వరాల నివారణకు సిబ్బంది కృషి చేయాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పార్వతీపురం గ్రామంలో విష జ్వరాల తీవ్రత నేపథ్యంలో మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. వీధులన్నీ కలియ తిరిగి మురుగు కాల్వలు, అపరిశుభ్రత తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య నిర్మూలనకు బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. పది రోజుల క్రితం డెంగీ కేసు నమోదైందని, ప్రస్తుతం జ్వరాల తీవ్రత తగ్గుముఖం పట్టినట్లు డిప్యూటీ డీఎంహెచ్ఓ కేసా రవి ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలోజడ్పీటీసీ నందికొండ రామేశ్వరీమట్టారెడ్డి, సర్పంచ్ వంకా బ్రహ్మన్న, నాయకులు ఎడవల్లి రంగశాయిరెడ్డి, మేరెడ్డి వెంకట్రాహుల్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ డాక్టర్ మాధవ్ కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంకతి సత్యం, ఎంపీఓ పి.రామలింగయ్య పాల్గొన్నారు.

- మాడ్గులపల్లి: మండలంలోని గారకుంట పాలెంలో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ జొన్నలగడ్డ విజయశ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, పీఆర్ ఏఈఈ నరేశ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేస్తా : ఎమ్మెల్యే మందుల సామేల్


శాలిగౌరారం : బైరవునిబండలో ప్రహరీ, వంటగదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం, జనవరి 30: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని బైరవునిబండ ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్ పాలనలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.1.20కోట్లతో నిర్మించిన పాఠశాల ప్రహరీ, వంటగది, అదనపు తరగతి గదులను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో 79 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆకారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పలు గ్రామాల్లో ఏర్పాటైన సమావేశాల్లో ఎమ్మెల్యే మాటాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సుముఖంగా ఉన్నారన్నారు.. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి, సర్పంచులు దండ రేణుకాఅశోక్‌రెడ్డి, కందాల సమరంరెడ్డి, షేక్ ఇంతియాజ్, అల్లి సైదులు, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, చాడ సురేశ్ రెడ్డి, గోదల నరేందర్‌రెడ్డి, భూపతి అంజయ్య గౌడ్, నరిగె నర్సింహ, నోముల జనార్దన్, వడ్లకొండ పరమేశ్, పుల్లూరి దేవేందర్, నిమ్మల మధు, మల్లయ్య, నరేశ్ పాల్గొన్నారు.

తిప్పర్తిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా : జడ్పీటీసీ పాశం రాంరెడ్డి

తిప్పర్తి : సర్వారంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ రాంరెడ్డి

తిప్పర్తి, జనవరి 30 : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో తిప్పర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. మండలంలోని మామిడాల, కొండారం, యాపలగూడెం, సోమోరిగూడెం, వెంకటాద్రి పాలెం గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలో జడ్పీ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. సర్వారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిప్పర్తి గ్రామ ప్రజలకు తాగు నీరు అందించడానికి జడ్పీ నిధుల నుంచి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. రైతులకు త్వరలో డిస్ట్రిబ్యూటరీల ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. రైతు బంధు ఫిబ్రవరి చివరి వరకు ఖాతాల్లో జమ కానున్నట్లు చెప్పారు కార్యక్రమాల్లో ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి,డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, సర్పంచుల రొట్టెల రమేష్, బొల్లెద్దు నాగరాణి, పిచ్చిరెడ్డి, పుల్లాభట్ల ప్రవీణ్, ఎంపీటీసీ సిరివెన్నెల, నాయకులు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, పాదురి శ్రీనివాస్‌రెడ్డి, ముత్తినేని శ్యాం సుందర్, జాకటి మోష, నలపరాజు శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం

మండలంలోని తిప్పర్తి, సర్వారం గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం పూర్తి కావడంతో వారికి శాలువా మెమోంటోలతో తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: తాళ్లవెల్లంలలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల/కట్టంగూర్, జనవరి 30 : గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తిలో రూ.15 లక్షలతో నిర్మించనున్న మురుగుకాల్వల నిర్మాణానికి ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం పల్లె ప్రకృతి వనం, యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించారు. వనిపాకల, వేంబావి, తాళ్ల వెల్లంల, బోయగుబ్బ, మొగలిదోరి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. కట్టంగూర్ మండలం ఇస్మాయిల్‌పల్లి, ముత్యాలమ్మగూడెం, పరడ, మునుకుంట్ల, పందనపల్లి, కట్టంగూర్, బొల్లెపల్లి, అయిటిపాములలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. చిట్యాల కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జడ్పీటీసీ సుంకరి ధనమ్మాయాదగిరి, సర్పంచులు బుర్రి రవీందర్ రెడ్డి, మేడి లింగమ్మానర్సింహ, అద్దెల నర్సిరెడ్డి, జనగాం రవీందర్ అంతటి వెంకటేశ్, ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు గుడిపాటి లక్ష్మీనర్సింహ, నర్రామోహన్ రెడ్డి, కాటం వెంకటేశం, బట్టు ఐలేశ్ పాల్గొన్నారు. కట్టంగూర్ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, ఎంపీఓ అథర్ పర్వేజ్, సర్పంచులు పులిగిల్ల అంజయ్య, గడుసు అనితాసుధీర్‌రెడ్డి, పుట్ట సుజనావెంకట్‌రెడ్డి, బెజవాడ సరోజనాసైదులు, ఐతగోని నారాయణ, గద్దపాటి సీతమ్మ, చెనగోని సతీశ్, మేడ రేణుక, వెంకన్న, ఎంపీటీసీ భవాని పాల్గొన్నారు.

- కేతేపల్లి :మండల కేంద్రంలో రూ.5 లక్షలతో, కొర్లపహాడ్‌లో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం శిలాఫలకం ఆవిష్కరించారు. ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, సర్పంచులు జటంగి ముత్తమ్మ, ఎడ్ల పార్వతమ్మ, ఎంపీటీసీ ఎడ్ల సంధ్యాప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి

- చందంపేట మండల సమావేశంలో ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట: సర్పంచులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట, జనవరి 30 :ఎస్ఎల్‌బీసీ, నక్కలగండి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు అనంతరం పదవీ కాలం పూర్తి కావడంతో సర్పంచులను ఎమ్మెల్యే సన్మానించారు.

అంతకుముందు ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. మండలంలోని పోల్యానాయక్‌తండాలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో రూ.37లక్షలతో చేపట్టిన పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీపీ పార్వతీచందునాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ ఎంపీపీ జాలె ప్రేమలత, జడ్పీటీసీ బుజ్జిలచ్చిరాంనాయక్, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, ఎంపీడీఓ రాములునాయక్, తాసీల్దార్ రాములు, ఎంఈఓ సామ్యానాయక్, సర్పంచులు రామ్లి, కోఆప్షన్ సభ్యుడు సాధిక్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నేరేడుగొమ్ము మండలంలోని బుగ్గతండా, పలుగుతండాల్లో గ్రామపంచా యతీ భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే బాలూనాయక్ మంగళవారం శంకు స్థాపనచేసి మాట్లాడారు. నేరేడుగొమ్ము మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బిక్కునాయక్, పాపానాయక్, లోకసానిక్రిష్ణయ్య, యుగేంధర్‌రెడ్డి,వెంకటయ్య, యాదయ్య, శ్రీశైలం యాద వ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ బస్సు టైర్ కింద పడి మహిళ మృతి

నార్కట్‌పల్లి, జనవరి 30: మండలంలోని చెర్వుగట్టు క్రింద పార్వతీ అమ్మవారి గుడి వద్ద మంగళవారం తెల్లవారుజామున ప్రైవేటు మినీ బస్సు వెనుక టైర్ కింద పడి మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కనగల్ మండలం పగిడిమర్రి గ్రామానికి చెందిన ఇటికాల కలమ్మ(37)గుట్ట కింద పార్వతీ అమ్మవారి ఆలయ ఆవరణలో నిద్రిస్తుండగా మినీ ట్రావెల్ బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా బస్సును వెనుకకు తీస్తుండగా వెనుక టైర్ కింద కళమ్మ తల పడి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు భర్త శ్రీను ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యర్థ రసాయనాల ట్యాంకర్ పట్టివేత

చిట్యాల, జనవరి 30 : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి వెంట వ్యర్థ రసాయనాలను వదులుతున్న ట్యాంకర్‌ను సీపీఐ నాయకులు బొడిగె సైదులు, జిల్లా సత్యం గ్రామస్తుల సహకారంతో పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కొద్ది రోజులుగా గ్రామ శివారులో రసాయన వ్యర్థాలు గుర్తు తెలియని వాహనాలు వదిలి వెళ్తుండడంతో రాత్రి వేళ నిఘా పెట్టగా సోమవారం అర్ధరాత్రి పటాన్ చెరువుకు చెందిన కెమికల్ కంపెనీ ట్యాంకర్ ఏపీ 16 టీసీ 8566 ట్యాంకర్ వచ్చి వ్యర్థాలను వదులు తుండడంతో దానిని పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు సైదులు, సత్యం వివరించారు.

రైతులకు నష్టం జరుగకుండా చూస్తాం: ఆర్డీఓ రవి

చిట్యాల, జనవరి 30 : ఉదయ సముద్రం లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి కాల్వ నిర్మాణంలో భూ నిర్వాసితులకు నష్టం జరుగకుండా చూస్తామని ఆర్డీఓ రవి రైతులకు హామీ ఇచ్చారు. ఉదయ సముద్రం భూసేకరణ కోసం ఇరిగేషన్ శాఖ అధికారులు వట్టిమర్తి గ్రామంలో మార్కింగ్ చేయడానికి ప్రయత్నించగా రైతులు అడ్డుకున్నారు. దాంతో చిట్యాల తాసీల్దార్ దశరథతో పాటు ఇతర రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి మంగళవారం నిర్వాసిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొందరు రైతులు తమకు ఉన్న కొద్ది భూమి కాలువ నిర్మాణంలో కోల్పోతే తమకు అన్యాయం జరుగుతుందని తెలుపగా, మరికొంత మంది మార్కెట్ ధర చెల్లించి భూములను తీసుకోవాలని, భూమికి బదులు భూమి ఇవ్వాలని కొంత మంది, వట్టిమర్తి రైతుల భూమి నష్ట పోతే వట్టిమర్తి భూములకు కాలువ నీరు రానందున తమ భూమి ఇవ్వమని కొంత మంది అభ్యంతరాలను తెలిపారు. ఆర్డీఓ అందరి అభ్యంతరాలను స్వీకరించి, ఎవరికి నష్టం జరుగకుండా చూస్తామని, రైతుల అభ్యంతరాలు ప్రభుత్వానికి తెలియయజేస్తామని హామీ ఇచ్చారు.

పౌష్టికాహారం అందించాలి :ఆర్‌జేడీ

చిట్యాల, జనవరి 30 : బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారాన్ని, పిల్లలకు బాలామృతాన్ని అందించాలని ఆర్‌జేడీ మోతీ అన్నారు. మండలంలోని ఏపూరు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అతి తీవ్ర లోప పోషణ(ఎస్ఏఎం)తక్కువ బరువు (ఎంఏఎం)లపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పిల్లలు తక్కువ బరువుతో పుట్టకుండా, కడుపులోనే చనిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సీడీపీఓ లిఖిత, డీడబ్ల్యూఓ కృష్ణవేణి పాల్గొన్నారు.

చిట్యాల: పిల్లల ఎత్తును పరిశీలిస్తున్న ఆర్‌జేడీ మోతి

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి స్వాధీనం

హాలియా, జనవరి 30 : అనుముల మండలం హజారిగూడెంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. హజారిగూడెం సర్వే నంబర్ 355 లో గల 3.19 గుంటలు గల అసైన్డ్ భూమి కలదు. ఈ భూమిని 2014 కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించింది. అయితే ఇండ్ల స్థల పట్టాలు ఇవ్వకపోవడంతో గ్రామానికి చెందిన చుట్టు పక్కల రైతులు ప్రభుత్వ భూమి హద్దులు చెరిపి ముందుకు వచ్చారు. విషయం తమ దృష్టికి రావడంతో భూమికి హద్దులు నిర్ణయించడంతో పాటు చుట్టూ ఫెన్సింగ్ వేసినట్లు తాసీల్దార్ జయశ్రీ తెలిపారు. ఆమె వెంట ఆర్ఐ శంకర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

హద్దులు నిర్ణయిస్తున్న అధికారులు

కరోనా సమయంలో వైద్యరంగం సేవలు అమోఘం

- ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి

నీలగిరి, జనవరి 30 : కరోనా సమయంలో వైద్య రంగాల్లో పనిచేసిన వారి సేవలు అమోఘమని ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డా.అనితారాణి అన్నా రు. పట్టణంలోని ఐఎంఏ భవన్‌లో మంగళవారం కొవిడ్ మార్టిస్ డే సందర్భంగా కరోనాలో వైద్యసేవలు అందిస్తూ మృతిచెందిన వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో సీనియర్ వైద్యులు ఏవీ శ్రీనివాస్‌రావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డా.ఏసీహెచ్ పుల్లారావు, ఐఎంఏ సభ్యులు ఉన్నారు.

కరోనా సమయంలో మృతి చెందిన వైద్యులకు నివాళులర్పిస్తున్న ఐఎంఏ సభ్యులు

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి : సీడీపీఓ

మాట్లాడుతున్న సీడీపీఓ లావణ్యకుమారి

మర్రిగూడ,జనవరి 30 :బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని సీడీపీఓ లావణ్యకుమారి అన్నారు.జాతీయ బాలిక వారోత్సవాల్లో భాగంగా మండలంలోని శివన్నగూడెం హైస్కూల్‌లో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులు పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం లింగయ్య, సూపర్ వైజర్ పద్మ,ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

అడవిదేవులపల్లిలో ఉచిత వైద్య శిబిరం

అడవిదేవులపల్లి, జనవరి 30: మండల కేంద్రంలో మాక్స్‌కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ గంగరాజు మాట్లాడుతూ వైద్య శిబిరంలో ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు గోపగాని హనుమంతు, బండి నాగేశ్వర్‌రావు, కలకొండ హరీశ్, మల్లికార్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది : అదనపు ఎస్పీ హనుమంతరావు

నీలగిరి, జనవరి 30: దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలర్పించిన సమరయోధుల త్యాగం వెలకట్టలేనిదని ఏఎస్పీ హనుమంతరావు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో డీఎస్పీ విఠల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఏఓ శ్రీనివాసులు, సీఐలు సూర్య నాయక్, శ్రీను, ఆర్ఐలు సంతోష్, నరేశ్ సిబ్బంది పాల్గొన్నారు

గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి: ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, పక్కన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ, జనవరి 30: మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీ స్ఫూర్తిని, ఆలోచనలను భావితరాలకు చాటి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, జవహర్‌బాబు, నాగరాజు, సాయి, పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో విజేతలకు ఎమ్మెల్యే బీఎల్ఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటి రాణించాలన్నారు. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ స్కూల్‌గా నందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ఎంపిక కాగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.గణేశ్‌కు రూ.10వేల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్స్‌ను అందచేశారు. ఎస్‌వీవీ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కె.సురేశ్‌కుమార్, నిడమనూరు ఎంఈఓ బాలునాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డీసీపీ వెంకటేశ్వర్‌నాయక్‌కు మాజీ ఎమ్మెల్యే భగత్ పరామర్శ

వెంకటేశ్వర్‌నాయక్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, జనవరి 30: హైదరాబాద్ డీసీపీ వెంకటేశ్వర్‌నాయక్‌ను నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ మంగళవారం పరామర్శించారు. డీసీపీ వెంకటేశ్వర్‌నాయక్ కుమారుడు మెగావత్ చంద్రతేజ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే నో ల భగత్‌కుమార్‌పంగవానికుంట గ్రామంలో వెంకటేశ్వర్‌నాయక్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామార్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట అఖిలభారత గిరిజన సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కేతావత్ భిక్షానాయక్, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు ఉన్నారు.

ఎస్పీని కలిసిన మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా : జిల్లా ఎస్పీ చందనా దీప్తిని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుడి ప్రతిమను అందజేశారు. ఆయన వెంట హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంబాబు ఉన్నారు.

బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం వాయిదా

నందికొండ మున్సిపాలిటీలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరగాల్సిన బీఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం ఫిబ్రవరి 6కు వాయిదా వేసినట్లు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రావాల్సి ఉండగా అదేరోజు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ప్రత్యేక సమావేశం ఉన్నందునా సమావేశం వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

- నల్లగొండ ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేశ్



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్‌గౌడ్

నీలగిరి, జనవరి 30 : రానున్న వేసవిలో పట్టణంలో తాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ అబ్బగోని రమేశ్ అధికారులకు సూచించారు. మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వార నీటిని అందించాలన్నారు. కాలనీల్లో ఉన్న బోర్లను కూడా రిపేర్లు చేయించి సిద్దంగా ఉంచాలన్నారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కొండూరు సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి కాలం వస్తున్నందున ఇప్పటికే మంజూరైన సంది పాపిరెడ్డి ఇంటి నుండి ఎన్‌జీఓస్ కాలనీ వరకు మంజూరైన ఆరు ఇంచుల హెచ్‌డీపీఈ పైపులైన్ వేసి అకాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పనులు ప్రారంభించిన పానగల్ సబ్‌స్టేషన్ నుంచి బైపాస్ వరకు వేసిన 11కేవీ విద్యుత్ లైన్ స్పెషల్ ఫీడర్‌ను ఆన్ చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రవి, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, బండారు ప్రసాద్, పిల్లి రామరాజు, మారగోని భవానీగణేశ్, యామ కవితారాణి, వట్టిపల్లి శ్రీనివాస్, ఖయ్యుంబేగ్ బోయినపల్లి శ్రీనివాస్, మహ్మద్ సమీ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన


త్రిపురారం: సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి

త్రిపురారం, జనవరి 30: కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు.అనంతరం డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ రమావత్ శంకర్, సీహెచ్ఓ తావునాయక్, సూపర్‌వైజర్లు గోపాల్‌రెడ్డి, కమలాదేవి, ల్యాబ్ టెక్నిషియన్ నళినికాంత్ పాల్గొన్నారు.

- నకిరేకల్ : స్పర్శ్ లెప్రసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్(ఎస్ఎల్ఏఎస్) కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఓగోడు పీహెచ్‌సీ, అన్ని ఉపకేంద్రాల పరిధిలో ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.
- అడవిదేవులపల్లి, జనవరి 30: కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వద్ద సిబ్బందితో మంగళవారం ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు మందులు ఉన్నందున ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. లక్షణాలు ఉన్నవారు వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్యులు సూచనలు మేరకు చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు సీహెచ్.ఉపేందర్, ఎంపీడీఓ మసూద్‌షరీఫ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, సీహెచ్ఓ వహీద్ పాల్గొన్నారు.

నకిరేకల్ : ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టువ్యాధిపై ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారి యోగస్వీ, సిబ్బంది